PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 180 | 06 మంగళవారం అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# ప్రజా సమస్యల పరిష్కారం

**ఏపీ బ్యూరో (ప్రజా సీమ)**

ప్రజా సమస్యల పరిష్కారం.లో తనదైన శైలిలో ముందుకు సాగుతున్న ముక్కా రూపానందరెడ్డి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) విషయంలోనూ ప్రత్యేక చొరవ చూపుతున్నారని స్థానికంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అనారోగ్యం, ఖరీదైన వైద్యం వంటి కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్ సహాయం సకాలంలో చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.

**సీఎంఆర్ఎఫ్ కోసం ప్రత్యేక వ్యవస్థ...**

సాధారణంగా సీఎంఆర్ఎఫ్ సహాయం కోసం దరఖాస్తు చేసుకునే బాధిత కుటుంబాలు వివిధ దశల్లో ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రూపానందరెడ్డి ప్రత్యేకంగా వ్యక్తులను నియమించి సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సమాచారం. దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాల సమీకరణ, సంబంధిత కార్యాలయాలతో సమన్వయం, దరఖాస్తు పురోగతిని తెలుసుకోవడం వంటి అంశాలను ఈ ప్రత్యేక వ్యవస్థ ద్వారా పర్యవేక్షిస్తున్నారని తెలుస్తోంది.దీంతో ఆపదలో ఉన్న కుటుంబాలు ప్రతి దశలో తిరుగుతూ ఇబ్బందులు పడకుండా, వారికి అవసరమైన మార్గదర్శకత్వం, సహకారం అందుతున్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి.

**చెక్కు చేతికి అందే వరకు ప్రత్యేక శ్రద్ధ...**

సీఎంఆర్ఎఫ్ మంజూరైన తర్వాత కూడా బాధితులకు సహాయం అందడంతో పని పూర్తయిందని భావించకుండా, చెక్కు పంపిణీ వరకు ప్రక్రియను పర్యవేక్షించడమే ప్రత్యేకతగా నిలుస్తోందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికే మంజూరైన సహాయాన్ని అర్హులైన కుటుంబాలకు అందించే విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటు న్నారని చెబుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్యం ఒక పెద్ద భారంగా మారుతున్న తరుణంలో, ప్రభుత్వ సహాయం వారికి ఎంతో కీలకం. అలాంటి సమయంలో సీఎంఆర్ఎఫ్ సహాయం కోసం ప్రత్యేకంగా వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమని స్థానికులు అంటున్నారు.ప్రజల కష్టమే.. తన కష్టంగా భావిస్తూప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటం, వారి సమస్యను విని సంబంధిత విభాగాల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం లభించే వరకు అనుసరించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న రూపానందరెడ్డి తీరు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోందని స్థానికులు పేర్కొంటున్నారు."సహాయం కోసం వచ్చిన వ్యక్తిని కేవలం దరఖాస్తుదారుడిగా కాకుండా ఆపదలో ఉన్న కుటుంబ సభ్యుడిగా చూడాలి అనే విధానంతో పనిచేస్తున్నారనే భిప్రాయం వ్యక్తమవుతోంది.ముక్కా కుటుంబం నుంచి నిరంతర సహకారంసీఎంఆర్ఎఫ్




సహాయం అవసరమైన కుటుంబాలకు అవసరమైన మార్గదర్శకత్వంతో పాటు, సమస్యను పరిష్కరించే దిశగా నిరంతరంగా చొరవ చూపుతున్నారని సమాచారం. ఈ కార్యక్రమాల్లో ముక్కా కుటుంబం కూడా బాధితులకు అండగా నిలుస్తోందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలన్న లక్ష్యంతో స్థానికంగా ఏర్పాటైన ఈ ప్రత్యేక సమన్వయ వ్యవస్థను మరింత విస్తరించి, మరిన్ని కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చేలా ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

**ఆపదలో అండ.. ప్రజాసేవలో ముందడుగు,,**

సీఎంఆర్ఎఫ్ వంటి అత్యవసర సహాయ కార్యక్రమాల్లో ప్రత్యేక వ్యక్తులను నియమించి, ప్రజలకు అందుబాటులో ఉండేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా రూపానందరెడ్డి చూపుతున్న చొరవ ప్రజాసేవలో ఒక ప్రత్యేక విధానంగా నిలుస్తోందని స్థానిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రభుత్వ సహాయం ప్రజల గడపకు చేరేలా మధ్యవర్తిత్వం కాకుండా సమన్వయం, మార్గదర్శకత్వం, నిరంతర పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనంగా పేర్కొంటున్నారు.

# రాజ్యసభ ఎన్నికలు

## కేంద్ర మంత్రులకు బీజేపీ షాక్.. అందరూ కొత్తవారే!

- యూపీ రాజ్యసభ ఎన్నికలకు 8 మంది అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ
- కేంద్ర మంత్రులు హర్దీప్ పురి, బీఎల్ వర్మలకు దక్కని అవకాశం
- పదవీకాలం ముగిసిన ఏ ఒక్క ఎంపీకి మళ్లీ టికెట్ ఇవ్వని అధిష్ఠానం
- 2027 ఎన్నికల లక్ష్యంగా సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత
- జాబితాలో ఇద్దరు మహిళలు, ముగ్గురు ఓబీసీ, ఇద్దరు ఎస్సీ అభ్యర్థులు

ఉత్తరప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అనూహ్య నిర్ణయం తీసుకుంది. ...మిగతా 2 లో...

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.1.20 కోట్ల విలువైన
# బంగారం సీజ్..!

- శంషాబాద్ విమానాశ్రయంలో 800 గ్రాముల బంగారం పట్టివేత
- తిరుచ్చిరాపల్లి నుంచి వచ్చిన హైదరాబాదీ నగల వ్యాపారి అరెస్ట్
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న డీఆర్ఐ అధికారులు

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీగా బంగారం పట్టుకున్నారు. సోమవారం ఓ ప్రయాణికుడి నుంచి సుమారు 800 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ. 1.20 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.పక్కా సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. తిరుచ్చిరాపల్లి నుంచి ఇండిగో విమానంలో వచ్చిన ఓ ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ప్రయాణికుడిని విచారణ కోసం డీఆర్ఐ అధికారులకు అప్పగించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

# ఫ్లైదుబాయ్ కో-పైలట్ అసలు టార్గెట్ ఏంటో తెలిసిపోయింది!

- టెల్ అవీవ్‌లో విమానం కూల్చాలని భావించిన ఫ్లైదుబాయ్ కో-పైలట్
- ఎత్తైన భవనంపై విమానాన్ని కూల్చాలని భావించినట్లు 'కొరియెరే డెల్లా సెరా'లో కథనం
- ఘటన సమయంలో విమానంలో వెలిగిన ఎమర్జెన్సీ లైట్లు
- దుండగుడు ఇంజిన్‌ను ఆఫ్ చేశాడా అనే కోణంలో దర్యాప్తు

ఫ్లైదుబాయ్ విమానంలో జరిగిన దాడి ఘటనపై సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. భారతీయ కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌పై దాడి చేసిన ఒమన్ కో-పైలట్ హమ్మామ్ అల్-హమ్మామీ విమానాన్ని టెల్ అవీవ్‌కు తీసుకెళ్లి అక్కడి ఓ ఎత్తైన భవనాన్ని ఢీకొట్టాలని భావించినట్లు ఇటలీకి చెందిన 'కొరి యెరే డెల్లా సెరా' పత్రిక నివేదించింది.

...మిగతా 2 లో...



# కులం డప్పు మాత్రం మోగిపోతోంది!

మిగతా 2 లో

**రాజంపేట(ప్రజా సీమ)**

రాజంపేట రాజకీయాల్లో ఎన్నికల గంట ఇంకా మోగకముందే కులం డప్పు మాత్రం మోగిపోతోంది! ప్రజా సమస్యలు, అభివృద్ధి, నియోజకవర్గ భవిష్యత్తు వంటి మాటలు ఎక్కడో వెనక్కి వెళ్లిపోయి ఇప్పుడు ప్రతి రాజకీయ చర్చా చివరకు వచ్చి "మా కులం ఓట్లు ఎన్ని దగ్గరే ఆగుతోంది.ఎవరికి టికెట్ ఇవ్వాలి అన్న ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన అవసరం లేకుండా.. కొందరు నేతలు ముందుగానే సమాధానం కూడా రాసేసుకున్నారట. "అభ్యర్థి ఎవరో పార్టీ చూసుకుంటుంది.. కానీ అభ్యర్థి మా కులం వాడే కావాలి,అదే రాజంపేటలో తాజా రాజకీయ ఫార్ములా.బలం లేదు.. బలగం మాత్రం ఉందట,ఎన్నికల్లో గెలవాలంటే ప్రజల్లో బలం ఉండాలి. కానీ రాజంపేటలో కొత్త లెక్కలు చూస్తుంటే ప్రజాబలం కంటే కులబలం ముఖ్యం అన్నట్టుగా కొందరి వాదన.బూత్‌లో పది మంది కనిపించకపోయినామా సామాజికవర్గం మొత్తం మా వెంటే ఉంది" అంటున్నారట.
గ్రామంలో కార్యకర్తలు ఎక్కడున్నారో తెలియకపోయినా.మా కులం ఓట్లు మాకే పడతాయి అని ధీమా.అదే మరి రాజకీయమంటే!

**టీ అంగడే పార్టీ ఆఫీస్.. టీ గ్లాసే మైక్,,**

రాజంపేటలో రాజకీయ చర్చలకు పార్టీ కార్యాలయాల కంటే టీ అంగళ్లే పెద్ద వేదికలుగా మారిపోయాయట.ఉదయం మొదటి టీ తో అభ్యర్థిత్వంపై చర్చ,రెండో టీ కి సామాజికవర్గాల లెక్క,మధ్యాహ్నం టీకి కూటమి సమీకరణం,సాయంత్రం టీకి గెలుపు ఖాయం,టీ అయిపోయేలోపే అభ్యర్థి ఖరారు, ఎన్నికలు రాకముందే ఫలితం కూడా ఖరారు,
ఒక్కో టీ అంగడిలో ఒక్కో హైకమాండ్,టీ గ్లాసు పట్టుకున్నవాడే రాజకీయ వ్యూహకర్త, బిస్కెట్ ముంచినవాడే పొలిటికల్ అనలిస్ట్,"మా కులం.. మా టికెట్.. మా గెలుపు,కూటమిలో సామాజికవర్గాల చర్చ రోజురోజుకూ పెరుగుతోందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.
ఒక వర్గం "మా అభ్యర్థి అయితేనే గెలుపు" అంటోంది.మరో వర్గం "మా ఓట్లు లేకుండా గెలుపు ఎలా?" అని ప్రశ్నిస్తోంది.ఇంకో వర్గం --- "మాకు టికెట్ ఇవ్వకపోతే లెక్క మారిపోతుంది" అంటూ హెచ్చరిస్తోంది.అంటే.. టికెట్ అడగడం కాదు.. టికెట్‌తో పాటు ఓట్ల యాజమాన్య హక్కులూ అడుగుతున్నారన్నమాట.

**కూటమిలో 'కులం కాలిక్యులేటర్'!**

ప్రస్తుతం కొందరు ఆశావహుల రాజకీయ గణితం చూస్తే,
కులం ఎంత?ఓట్లు ఎంత?మనవాళ్లు ఎంత?వాళ్ల వాళ్లు ఎంత?టికెట్ ఎవరికి?
బరిలో ఎవరు?అన్న లెక్కలే.ప్రజా సమస్యలపై ఎన్ని ప్రశ్నలు ఉన్నాయో తెలియదు కానీ.. టికెట్ కోసం ఎన్ని కుల సమీకరణాలు ఉన్నాయో మాత్రం లెక్కపెట్టడం కష్టంగా మారింది.



ప్రజాసీమ

# ట్రంప్ దిగిపోయినా ఇరాన్ యుద్ధం ఆగదా? మాజీ అధికారి సంచలన అంచనా

మొదటిపేజీ తరువాయి

అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదని గతంలో అమెరికా ప్రభుత్వం పనిచేసిన కీలక అధికారి బ్రెట్ మెక్‌గర్క్ అంచనా వేశారు. ఈ పోరు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదవీకాలం ముగిసే వరకు కొనసాగొచ్చని, ఆ తర్వాత వచ్చే అధ్యక్షుడికీ ఇరాన్ సమస్య అలాగే మిగిలే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఇరాన్‌తో పూర్తిస్థాయి ఒప్పందానికి ప్రస్తుతం స్పష్టమైన మార్గం కనిపించడం లేదన్నారు. ఇరాన్‌పై ఆర్థిక ఆంక్షలు, అప్పుడప్పుడు సైనిక దాడులు, మధ్యంతర కాల్పుల విరమణ ఒప్పందాలు కొనసాగే అవకాశముందని మెక్‌గర్క్ తెలిపారు. ఇరాన్ రాజకీయ వ్యవస్థలో పెద్ద మార్పు వస్తే తప్ప ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కష్టమని అభిప్రాయపడ్డారు. అణు అంశంపై ఒప్పందం కుదరడం కూడా మరింత కష్టమేనన్నారు. ట్రంప్ ప్రభుత్వం మాత్రం దౌత్య చర్చలు, సైనిక ఒత్తిడి రెండింటినీ కొనసాగిస్తోంది. ఇరాన్ అణ్వాయుధాలు పొందకుండా అడ్డుకోవడమే లక్ష్యమని అమెరికా ఇంధన మంత్రి క్రిస్ రైట్ చెప్పారు. అవసరమైతే సైనిక చర్యకు సిద్ధంగా ఉంటూనే చర్చల మార్గాన్ని కూడా తెరిచి ఉంచామని తెలిపారు. గల్ఫ్ ప్రాంతంలో ఇంధన మౌలిక వసతులపై దాడుల ముప్పు ఉండటంతో అమెరికా ఇంధన సరఫరాలపై ఆందోళన కొనసాగుతోంది. ఈ యుద్ధం వల్ల చమురు, గ్యాస్ ధరలు పెరిగే ప్రమాదం ఉందని రైట్ అంగీకరించారు. అయితే హర్మూజ్ జలసంధి నుంచి చమురు సరఫరా పెరగడం, అమెరికాలో పెట్రోల్ ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉండటం వల్ల రానున్న వారాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గొచ్చని ఆయన అంచనా వేశారు. ఇటీవల గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడంతో చమురు మార్కెట్‌పై కూడా ప్రభావం పడింది. అక్టోబర్ 1న బ్రెంట్ క్రూడ్ ధర నాలుగు శాతానికి పైగా పెరిగి బ్యారెల్‌కు 102.31 డాలర్లకు చేరింది. ఇరాన్ నుంచి మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందన్న భయాలు మార్కెట్‌పై ఒత్తిడి పెంచుతున్నాయి. అమెరికాలో ఈ యుద్ధం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది. ఇంధన ధరల పెరుగుదలపై ప్రజల్లో ఆందోళన పెరుగుతున్న వేళ నవంబర్ మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్నాయి. తాజా సీబీఎస్ పోలింగ్‌లో 10 మందిలో తొమ్మిది మంది ఇరాన్ ఘర్షణ వల్ల అమెరికాలో పెట్రోల్, చమురు ధరలు పెరిగాయని భావిస్తున్నట్లు వెల్లడైంది.

## 2029 నాటికి 4-స్టార్.. ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు!

ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ విషయంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా చేరుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో వసతుల కల్పన, నైపుణ్యాభివృద్ధి అంశాలపై సోమవారం ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఏడాదిలోగా రాష్ట్రంలోని వన్-స్టార్ పాఠశాలలన్నింటినీ టూ-స్టార్ స్థాయికి అప్‌గ్రేడ్ చేయాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రస్తుత విద్యా సంవత్సరంలోగా జీరో-స్టార్ రేటింగ్ ఉన్న పాఠశాలలన్నింటినీ కనీసం వన్-స్టార్ స్థాయికి చేర్చాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను 4-స్టార్ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని, కనీసం వెయ్యి పాఠశాలలను 5-స్టార్ స్థాయికి చేర్చేలా పటిష్ఠ ప్రణాళికలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ, వెనుకబడిన ప్రాంతాల్లోని పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 "లీప్ స్కూళ్లను" అభివృద్ధి చేసేందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1,685 వన్-స్టార్...

## విమర్శలు... బీజేపీ చీఫ్ రామచందర్ రావు కౌంటర్...

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ హయాంలో కూడా ఇది జరిగింది. అప్పుడు వ్యతిరేకించని వారు ఇప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?" అని ప్రశ్నించారు. కేరళలో ఎస్ఐఆర్ తర్వాత కాంగ్రెస్ గెలిచినా, దానికి వారి వద్ద సమాధానం లేదని ఎద్దేవా చేశారు. "కాంగ్రెస్ లేదా ఇండియా కూటమి ఎన్నికల్లో ఓడిపోయినప్పుడల్లా ఈసీపై లేదా ఈవీఎంలపై నిందలు వేయడం అలవాటుగా మారింది. గత 12 ఏళ్లుగా బీజేపీ అధికారంలో ఉండటంతో ఓవైసీ, కాంగ్రెస్ పార్టీలు విరక్తితో ఉన్నాయి. అందుకే ఎస్ఐఆర్ గురించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి" అని రావు ఆరోపించారు. చనిపోయినవారు, నకిలీ ఓటర్లు, విదేశీయుల పేర్లను తొలగించడం, వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను అక్కడికి మార్చడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని ఆయన వివరించారు. కాగా, ఈ ప్రక్రియ ద్వారా ఓటర్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తున్నారని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకేనని ఆరోపిస్తూ ప్రతిపక్షాలు ఆదివారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద, దేశంలోని పలు ప్రాంతాల్లో నిరసనలు చేపట్టాయి. ముసాయిదా జాబితా నుంచి 13 కోట్ల పేర్లను తొలగించారని వారు ఆరోపిస్తున్నారు. అయితే, అధికార బీజేపీ ఈ ఆరోపణలను తోసిపుచ్చింది.

# కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

సోమవారం ఢిల్లీలో నిర్వహించిన 'మ్యూనిచ్ లీడర్స్ మీటింగ్ 2026'లో ఆమె మాట్లాడారు. "వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాలు పట్టుదలగా చర్చలు జరిపాయి. ప్రస్తుతం ఇచ్చిపుచ్చుకునే ధోరణికి అతీతంగా చర్చలను ముందుకు తీసుకెళ్లడం కష్టతరంగా మారింది" అని ఆమె అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ, ఈ చర్చలను మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశాలను ఇరుపక్షాలు అన్వేషించవచ్చని సూచించారు. భారత్‌తో వాణిజ్యం వల్ల తమకు ఏళ్లుగా నష్టం జరుగుతోందన్న అమెరికా ఆందోళన ఈ చర్చల్లో స్పష్టంగా ప్రతిబింబిస్తోందని ఆమె తెలిపారు. ఫిబ్రవరి 2026లో ప్రకటించిన మధ్యంతర వాణిజ్య ఒప్పంద ముసాయిదా ప్రాతిపదికన ఈ చర్చలు కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని ఆమె ఒక విజయవంతమైన ఉదాహరణగా పేర్కొన్నారు. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ అభివర్ణించినట్లుగా ఇది 'తల్లి లాంటి ఒప్పందం' అని ఆమె కొనియాడారు. ఈ ఒప్పందంలో భాగంగా భారత్ 92.5 శాతం టారిఫ్ లైన్లను, 97 శాతం వాణిజ్య విలువను అందుబాటులోకి తెస్తే, ఈయూ తన వైపు నుంచి 97 శాతం టారిఫ్ లైన్లను, 99 శాతం వాణిజ్య విలువను విముక్తం చేసిందని ఆమె వివరించారు.

# ప్రపంచం పాక్ వైపు ఉన్నప్పుడు..

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీలో ఆదివారం జరిగిన మ్యూనిక్ భద్రతా సమావేశంలో జైశంకర్ మాట్లాడారు. 1950ల నుంచి భారత్, రష్యా మధ్య మంచి సంబంధాలు కొనసాగుతున్నాయని చెప్పారు. అప్పట్లో ప్రపంచంలోని చాలా దేశాలు పాకిస్థాన్‌లోని సైనిక పాలనకు మద్దతుగా ఉన్నా.. రష్యా మాత్రం భారత్‌కు అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఆ చరిత్రను తాము మర్చిపోలేమన్నారు. పశ్చిమ దేశాలు రష్యాతో భారత్ సంబంధాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్న నేపథ్యంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. యూరప్‌కు రష్యాతో ఉన్న అనుభవం వేరు, భారత్‌కు ఉన్న అనుభవం వేరని చెప్పారు. భారత్ దృష్టిలో రష్యాతో సంబంధాలు ఇప్పటికీ సానుకూలంగానే ఉన్నాయని తెలిపారు. కాలక్రమంలో ఈ బంధం రక్షణ రంగానికే పరిమితం కాలేదని జైశంకర్ అన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, అణు, అంతరిక్ష రంగాల్లోనూ సహకారం విస్తరించిందని చెప్పారు. రష్యాతో ఇంధన సహకారాన్ని కొనసాగించడంపై పశ్చిమ దేశాల నుంచి విమర్శలు వస్తున్న వేళ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఉక్రెయిన్ యుద్ధంపైనా భారత్ వైఖరిని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు. యుద్ధానికి ముగింపు పలకడానికి చర్చలు, దౌత్యం, సంప్రదింపులే మార్గమని అన్నారు. ఇటీవలి నెలల్లో భారత్ రష్యా, ఉక్రెయిన్‌తో నేరుగా చర్చలు జరిపిందని తెలిపారు. నల్ల సముద్రంలో నౌకల రాకపోకలు, ధాన్యం, ఇంధన ఎగుమతులు, కీలక మౌలిక సదుపాయాలపై దాడుల వంటి అంశాలపై ఇరు దేశాలతో మాట్లాడినట్లు వెల్లడించారు.

# ఇంటింటికీ జలధార... రూ.30,156 కోట్లతో బృహత్ పథకం ప్రారంభించిన చంద్రబాబు, పవన్

మొదటిపేజీ తరువాయి

ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మరో 27 లక్షల గ్రామీణ కుటుంబాలకు కొత్తగా కుళాయి కనెక్షన్లు అందించనున్నారు. ఇందుకోసం 13,075 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, 77,243 కిలోమీటర్ల పైపులైన్ల విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే రాష్ట్రంలో మొత్తం 3.3 కోట్ల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇప్పటికే 62 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు ఉండగా, ఈ కొత్త పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రాయలసీమ రైజింగ్.. అభివృద్ధి ఆగదు ఈ సందర్భంగా ప్రొద్దుటూరులో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. రాయలసీమకు 'రప్పారప్పా' రాజకీయం కాదని, అభివృద్ధి, సంక్షేమం కావాలని స్పష్టం చేశారు. రాయలసీమ అభివృద్ధి బుల్లెట్‌లా దూసుకెళ్తుందని, దానిని ఎవరూ ఆపలేరని అన్నారు. రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేసి సీమ దశ, దిశ మారుస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో శత్రు దేశాలను చీల్చిచెండాడే ఫైటర్ జెట్లు 'మేడ్ ఇన్ రాయలసీమ' అని చెప్పుకునే రోజులు వస్తాయని, ఇక్కడ పండే ఫలాలు 'రాయలసీమ బ్రాండ్'తో ప్రపంచ మార్కెట్లకు ఎగుమతి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న గోదావరి పుష్కరాల లోపే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. గొడ్డలి పార్టీపై తీవ్ర విమర్శలు గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు గొడ్డలి పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. వివేకా హత్య కేసు నుంచి మద్యం కుంభకోణం వరకు అన్ని వేళ్లూ ఆ పార్టీ అధినేత వైపే చూపిస్తున్నాయని ఆరోపించారు. కుట్రలు, ఫేక్ ప్రచారమే ఆ పార్టీ సిద్ధాంతమని, వారి డీఎన్ఏలోనే నేరాలు చేసి ఇతరులపై నెట్టేయడం ఉందని ఎద్దేవా చేశారు. అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదా కోరడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కేంద్రం, రాష్ట్రంతో పాటు స్థానిక సంస్థల్లోనూ కూటమి అధికారంలో ఉంటే 'ట్రిపుల్ ఇంజిన్ సర్కార్'తో అభివృద్ధి వేగవంతం అవుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎస్.సవిత, పి.నారాయణ, బీసీ జనార్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

**ఏపీ బ్యూరో (ప్రజా సీమ)**

ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్న ముక్కా రూపానందరెడ్డి, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) విషయంలోనూ ప్రత్యేక చొరవ చూపుతున్నారని స్థానికంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా అనారోగ్యం, ఖరీదైన వైద్యం వంటి కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్ సహాయం సకాలంలో చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది.

### సీఎంఆర్ఎఫ్ కోసం ప్రత్యేక వ్యవస్థ,,,

సాధారణంగా సీఎంఆర్ఎఫ్ సహాయం కోసం దరఖాస్తు చేసుకునే బాధిత కుటుంబాలు వివిధ దశల్లో ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రూపానందరెడ్డి ప్రత్యేకంగా వ్యక్తులను నియమించి సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు సమాచారం. దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాల సమీకరణ, సంబంధిత కార్యాలయాలతో సమన్వయం, దరఖాస్తు పురోగతిని తెలుసుకోవడం వంటి అంశాలను ఈ ప్రత్యేక వ్యవస్థ ద్వారా పర్యవేక్షిస్తున్నారని తెలుస్తోంది. దీంతో ఆపదలో ఉన్న కుటుంబాలు ప్రతి దశలో తిరుగుతూ ఇబ్బందులు పడకుండా, వారికి అవసరమైన మార్గదర్శకత్వం, సహకారం అందుతున్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి.

### చెక్కు చేతికి అందే వరకు ప్రత్యేక శ్రద్ధ,,,

సీఎంఆర్ఎఫ్ మంజూరైన తర్వాత కూడా బాధితులకు సహాయం అందడంతో పని పూర్తయిందని భావించకుండా, చెక్కు పంపిణీ వరకు ప్రక్రియను పర్యవేక్షించడమే ప్రత్యేకతగా నిలుస్తోందని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికే మంజూరైన సహాయాన్ని అర్హులైన కుటుంబాలకు అందించే విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని చెబుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్యం ఒక పెద్ద భారంగా మారుతున్న తరుణంలో, ప్రభుత్వ సహాయం వారికి ఎంతో కీలకం. అలాంటి సమయంలో సీఎంఆర్ఎఫ్ సహాయం కోసం ప్రత్యేకంగా వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమని స్థానికులు అంటున్నారు.

### ప్రజల కష్టమే.. తన కష్టంగా భావిస్తూ

ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటం, వారి సమస్యను విని సంబంధిత విభాగాల దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కారం లభించే వరకు అనుసరించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న రూపానందరెడ్డి తీరు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.
"సహాయం కోసం వచ్చిన వ్యక్తిని కేవలం దరఖాస్తుదారుడిగా కాకుండా ఆపదలో ఉన్న కుటుంబ సభ్యుడిగా చూడాలి అనే విధానంతో పనిచేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ముక్కా కుటుంబం నుంచి నిరంతర సహకారం

సీఎంఆర్ఎఫ్ సహాయం అవసరమైన కుటుంబాలకు అవసరమైన మార్గదర్శకత్వంతో పాటు, సమస్యను పరిష్కరించే దిశగా నిరంతరంగా చొరవ చూపుతున్నారని సమాచారం. ఈ కార్యక్రమాల్లో ముక్కా కుటుంబం కూడా బాధితులకు అండగా నిలుస్తోందని స్థానికులు చెబుతున్నారు.
ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలన్న లక్ష్యంతో స్థానికంగా ఏర్పాటైన ఈ ప్రత్యేక సమన్వయ వ్యవస్థను మరింత విస్తరించి, మరిన్ని కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చేలా ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

### ఆపదలో అండ.. ప్రజాసేవలో ముందడుగు,,

సీఎంఆర్ఎఫ్ వంటి అత్యవసర సహాయ కార్యక్రమాల్లో ప్రత్యేక వ్యక్తులను నియమించి, ప్రజలకు అందుబాటులో ఉండేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా రూపానందరెడ్డి చూపుతున్న చొరవ ప్రజాసేవలో ఒక ప్రత్యేక విధానంగా నిలుస్తోందని స్థానిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రభుత్వ సహాయం ప్రజల గడపకు చేరేలా మధ్యవర్తిత్వం కాకుండా సమన్వయం, మార్గదర్శకత్వం, నిరంతర పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనంగా పేర్కొంటున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

**రాజంపేట(ప్రజా సీమ)**

కూటమిలో 'కులం కాలిక్యులేటర్'! ప్రస్తుతం కొందరు ఆశావహుల రాజకీయ గణితం చూస్తే, కులం ఎంత? ఓట్లు ఎంత?
మనవాళ్లు ఎంత? వాళ్ల వాళ్లు ఎంత? టికెట్ ఎవరికి? బరిలో ఎవరు? అన్న లెక్కలే. పజా సమస్యలపై ఎన్ని ప్రశ్నలు ఉన్నాయో తెలియదు కానీ..టికెట్ కోసం ఎన్ని కుల సమీకరణాలు ఉన్నాయో మాత్రం లెక్కపెట్టడం కష్టంగా మారింది.

### వైసీపీ మాత్రం 'సైలెంట్ సినిమా,,

కూటమిలో టికెట్ల కోసం, సామాజిక సమీకరణాల కోసం జరుగుతున్న హడావుడిని వైసీపీ మాత్రం ప్రశాంతంగా గమనిస్తోందనే చర్చ సాగుతోంది.
ఎవరు ఎవరిని కలుస్తున్నారు?
ఎవరు ఎవరిపై గుర్రుగా ఉన్నారు?
ఏ వర్గం ఎటువైపు చూస్తోంది?
అన్నీ గమనిస్తూ.. బయటకు మాత్రం పెద్దగా స్పందించకుండా ఉండటం ఆసక్తికరంగా మారింది.
"మీరంతా అభ్యర్థులను లెక్కపెట్టండి.. మేం ఓటర్లను లెక్కపెడతాం" అన్నట్టుగా వైసీపీ వ్యవహరిస్తోందనే సెటైర్లు వినిపిస్తున్నాయి.

### జనసేన ఎంట్రీతో మరో లెక్క!

ఇక జనసేన కూడా "మేము బరిలోకి దిగడం ఖాయం" అంటూ తన వైఖరిని స్పష్టం చేస్తుండటంతో రాజంపేట రాజకీయ లెక్కల్లో మరో కాలమ్ చేరింది.
ఇప్పటికే కులం లెక్కలు, పార్టీ లెక్కలు, వ్యక్తిగత బలాబలాలు ఒకవైపు ఉంటే.. ఇప్పుడు జనసేన ఎంట్రీ ఎవరికి ప్లస్? ఎవరికి మైనస్? అన్న కొత్త చర్చ మొదలైంది.
టీ అంగడిలో కప్పు మారకముందే.. లెక్కలు మాత్రం మూడుసార్లు మారుతున్నాయట.

### టికెట్ కోసం 'పట్టు'.. గెలుపు కోసం ఎవరి పట్టు?

ఇప్పటివరకు టికెట్ కోసం ఎవరు ఎంత పట్టు పడుతున్నారన్నదే చర్చ.
కానీ అసలు ప్రశ్న మాత్రం వేరే ఉంది.
టికెట్ తెచ్చుకోవడం ఒక కళ..
ఆ టికెట్‌తో ఓట్లు తెచ్చుకోవడం మరో కళ!
కులం పేరు చెప్పి టికెట్ సాధించవచ్చు..
కానీ కులం పేరు చెప్పి ప్రతి ఓటును జేబులో పెట్టుకోలేమని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.
ఎందుకంటే చివరికి ఓటరు బూత్‌లోకి వెళ్లినప్పుడు..
టీ అంగడిలో చేసిన తీర్మానాలు కాదు, తనకు నచ్చిన అభ్యర్థికే ఓటు వేయబోతాడు.

### రాజంపేట రాజకీయానికి 'తికమక తిమింగలం' ట్యాగ్!

మొత్తానికి రాజంపేట రాజకీయాలు ప్రస్తుతం తికమక తిమింగలంలా మారాయి. ఎవరు కూటమిలో ఉన్నారో తెలుసు..కానీ ఎవరు ఎవరితో ఉన్నారో తెలియదు! ఎవరు టికెట్ కోరుతున్నారో తెలుసు..
కానీ చివరికి ఎవరి టికెట్ ఖాయమో తెలియదు! ఏ కులం బలంగా ఉందో చెబుతున్నారు..
కానీ ఆ బలం ఓటు పెట్టే రోజు ఎంత ఉంటుందో ఎవరికీ తెలియదు!
ఇదే రాజంపేట రాజకీయాల అసలు ట్విస్ట్!
ఇప్పటికే టీ అంగళ్లలో అభ్యర్థులు పుట్టేశారు..
వాట్సాప్ గ్రూపుల్లో గెలుపులు ప్రకటించేశారు,
కులాల వారీగా ఓట్లు పంచేశారు,
ఇంకా మిగిలింది ఒక్కటే --- ఎన్నికలు రావడం!
అప్పుడు అసలు "కులం కార్డు" ఎంత పని చేసిందో.. "ఓటరు కార్డు" ఎంత పని చేసిందో తేలిపోతుంది!
ప్రస్తుతం రాజంపేటలో ఒకటే మాట వినిపిస్తోంది:
"టికెట్ ఎవరికైనా ఇవ్వండి సార్.. కానీ మా కులం వాడికే ఇవ్వండి,
అయితే ఓటరు మాత్రం లోలోపల నవ్వుకుంటూ ఉండొచ్చు:
"టికెట్ మీది.. లెక్కలు మీవి..
ఓటు మాత్రం నాది బాబూ అని.

# పిఠాపురం మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

**పిఠాపురం : (ప్రజా సీమ ) :**

రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.టి.వి. రాజేశ్వరరావు, తహసీల్దార్ పి.వి. గోపాలకృష్ణ, సీఐ జి.వి.వి. సత్యనారాయణ సమావేశంలో పాల్గొని ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, అవసరమైన మౌలిక వసతులు, బారికేడింగ్, ర్యాంపులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై చర్చించారు. ఎన్నికల సందర్భంగా పోలీసు బందోబస్తు, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక భద్రత, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లపై ముందస్తు నిరోధక చర్యలు, లైసెన్స్‌డ్ ఆయుధాల విషయంలో నిబంధనల మేరకు చర్యలపై సమీక్షించారు.పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు మున్సిపల్, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అధికారులు తెలిపారు.



# మున్సిపల్ ఎన్నికలపై ఎంపీ మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం

## - మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ యువనేత హర్షవర్ధన్ రెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

త్వరలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి పట్టణంలోని పుంగనూరు రోడ్డులోని ఎంపీ కార్యాలయంలో సోమవారం భేటీ అయ్యారు.ఇందులో భాగంగా ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతం,స్థానిక రాజకీయ పరిస్థితులు తదితర అంశాలపై నాయకులతో చర్చించారు.ఈ నేపథ్యంలో మదనపల్లె నియోజకవర్గం వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి (హర్ష) ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా హర్షను ఎంపీ ఎంతో ఆప్యాయంగా పలకరించారు.త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ యువజన విభాగం కీలక పాత్ర పోషించాలని ఎంపీ సూచించారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని,వారి వ్యతిరేక విధానాలపై చేయాలని దిశానిర్దేశం చేశారు.అనంత్రం హర్షవర్ధన్ రెడ్డి ఎంపీ సూచనలు,సలహాలు పాటించి త్వరలో జరుగబోవు స్థానిక సంస్థలు ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టంగా చేశారు.హర్షతోపాటు కిషోర్ కుమార్ రెడ్డి,మహేంద్ర,కౌశిక్ రాజు,రెడ్డి,పూర్ణ,దీపు,కళ్యాణ్,ప్రసాద్,అంబులెన్స్ మహి,సిద్ధగణేష్ తదితరులు ఎంపీని కలిసిన వారిలో ఉన్నారు.



# గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయండి

## - చంద్రఓబుల్ రెడ్డి, రవికుమార్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్ఆర్సిపి వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, మాజీ జడ్పీటిసి ఎం.రవికుమార్ రెడ్డి లు సూచించారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి పాలన, అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రజల్లో తీసుకెళ్లి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. గ్రామ, మండల స్థాయిలో నిబద్ధత కలిగిన నాయకులు, కార్యకర్తలకు గుర్తించి, వీరికి గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.



# పాడా పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 54 అర్జీలు

**పిఠాపురం: (ప్రజా సీమ )**

స్థానిక పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో పాడా పీడీ డాక్టర్ ఎన్. శివరాంప్రసాద్ పాల్గొని, పిఠాపురం మరియు దాని పరిసర ప్రాంతాల ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈరోజు నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై మొత్తం 54 అర్జీలు అందాయని తెలిపారు. వీటిలో రెవెన్యూ శాఖ: 07 అర్జీలు,మున్సిపాలిటీ శాఖ: 13 అర్జీలు,పంచాయతీ రాజ్ శాఖ: 17 అర్జీలు,ఇతర శాఖలు: 17 అర్జీలు అందాయని, ప్రజల నుంచి వచ్చిన ఈ అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, వాటి వేగవంతమైన పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు.అర్జీదారులు తాము సమర్పించిన అర్జీల నమోదు వివరాలను, అలాగే నమోదైన అర్జీల ప్రస్తుత స్థితి (స్టేటస్) మరియు దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకోవడానికి నేరుగా 1100 (వన్ వన్ జీరో జీరో) టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని పీడీ వివరించారు.ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు మరియు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కూటమితోనే రాయలసీమ అభివృద్ధి

## ప్రొద్దుటూరు జల జీవన్ మిషన్ సభ సూపర్ సక్సెస్

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

**సిద్ధవటం ప్రజా సీమ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంతో పాటు రాయలసీమ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి తెలిపారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమల రాకతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు స్థానికంగానే లభించనున్నాయన్నారు. ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార ప్రాజెక్టు పనులకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఒకప్పుడు రాళ్లు తేలిన రాయసీమలో కూటమి పాలనలో నేడు రైజింగ్ సీమగా ఆవిర్భవిస్తోందన్నారు. రాయలసీమ జిల్లాలను పారిశ్రామిక, ఇంధన హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇటీవలే రూ.లక్ష కోట్లతో హార్టీకల్చర్ హబ్ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. రాయలసీమలో భారీ పరిశ్రమల ఏర్పాటుతో యువతకు స్థానికంగానే పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశకాలు లభిస్తున్నాయన్నారు. సూపర్ సిక్స్ సహా పలు సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామన్నారు. పల్లె పండుగ పేరుతో రాష్ట్రంలో మారు మూలగ్రామాల్లోనూ సైతం రహదారులు నిర్మిస్తున్నామన్నారు. ఇప్పుడు రూ.30 వేల కోట్లతో అమరజీవి జలధార కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్రాజెక్టుతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారించడమే లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరికీ రోజుకు 55 లీటర్ల పరిశుద్ధమైన నీటిని అందించడమే లక్ష్యంగా అమరజీవి జలధార కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి తెలిపారు.




# ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి

## - ఉత్పాదక రంగానికి రూ.65.30 లక్షల పెట్టుబడి రాయితీ మంజూరు

## - సమీక్షలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడ





**మదనపల్లె (ప్రజా భేటీ) :**

జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిష్కరించి ,ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం మదనపల్లి కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సింగిల్ డెస్క్ విధానం ద్వారా గడచిన 34 రోజులలో అందిన దరఖాస్తుల పరిష్కారం,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు అందిస్తున్న వివిధ రాయితీలు ,ప్రోత్సాహకాలపై సమీక్షించారు.జిల్లాలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు,రెన్యూవల్ కోసం గత నెల రోజుల్లో మొత్తం 34 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు.వీటిలో సింగిల్ డెస్క్ విధానం ద్వారా సంబంధిత శాఖలు 25 దరఖాస్తులకు అనుమతులు /రెన్యూవల్ మంజూరు చేశాయని,మరో 9 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.పరిశీలనలో ఉన్న దరఖాస్తులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని పర్యావరణ పరిరక్షణ,ఫ్యాక్టరీస్ శాఖల అధికారులను ఆదేశించారు.చిన్న,మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ఉత్పాదక రంగానికి చెందిన 4 యూనిట్లకు రూ.65.30 లక్షల పెట్టుబడి రాయితీలను మంజూరు చేసేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఆమోదం తెలిపింది.అలాగే పీఎంఈజీపీ పథకం కింద 2026--27 ఆర్థిక సంవత్సరంలో 74 యూనిట్లకు రూ.2.26 కోట్ల మార్జిన్ మనీ విడుదల కానుందని అధికారులు తెలిపారు.ఇప్పటికే ఈ పథకం కింద 27 యూనిట్లకు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యాయని వివరించారు.జిల్లాలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు 15 రోజుల్లోపు పెట్టుబడిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పిస్తూ,పెట్టుబడిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె.కృష్ణ కిశోర్,ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎస్.నాగస్వరూప్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు ఆదర్శనీయం

## - చైతన్య సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి ప్రశంసలు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి సేవలు ఆదర్శనీయమని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి పేర్కొన్నారు.వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి కుమారుడు ఉదయ్ కార్తికేయ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చిన్నారులు,ఆనంద వృద్ధాశ్రమ వృద్ధుల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెలుగు ఉదయ్ మోహన్ రెడ్డి కుమారుడు కార్తికేయ రెడ్డి పుట్టినరోజు వేళ చిన్నారులకు,ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పోషక విలువలతో కూడిన అన్నదాన వితరణ చేయడం ఆనవాయితీ అన్నారు.అంతేకాకుండా చైతన్య సంస్థకి ఉదయ్ మోహన్ రెడ్డి సహకారం మరువలేనిదని కొనియాడారు.ఉదయ్ కార్తికేయ రెడ్డికి చైతన్య సంస్థ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని,ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అనాధ వృద్ధులకు అన్నదానం

## - అనాధ వృద్ధుల పట్ల శ్రద్ధ చూపాలి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక పాత గండిరోడ్డులోని మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సోమవారం శింగారెడ్డి వీరమ్మ ద్వితీయ వర్ధంతి సందర్భంగా వీరి కుమారులు ఓబుల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ధర్మారెడ్డి దంపతులు అన్నదానం, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది ఈ కార్యక్రమంతో పాటు నవంబర్ 14న వీరి తండ్రి జ్ఞాపకార్థం కూడా అనాధ వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేస్తూ వస్తున్నారు. అనాధ వృద్ధులకు సేవా చేయడం సంతృప్తిగా ఉందని, ఆశ్రమ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కుటుంబ సభ్యులు వెల్లడించారు. అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఓబులమ్మ, రెడ్డమ్మ, నాగేశ్వరి, సౌజన్య, మౌక్తికా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

## మండల బిజెపి అధ్యక్షులు సుబ్రమణ్యం

**సిద్ధవటం ప్రజా సీమ**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ 25, సం, ప్రజాసేవ పురస్కరించుకొని దేవుని కడప నుండి ఒంటిమిట్ట కోదండరామ ఆలయం వరకు పాదయాత్ర ఉంటుందని బిజెపి మండల అధ్యక్షులు సుబ్రమణ్యం తెలిపారు ఈ సందర్భంగా ఆయన ఆదివారం మాట్లాడుతూ నరేంద్ర మోడీ 25వ సంవత్సరాల ప్రజాసేవ ప్రస్తానాన్ని పురస్కరించుకొని నమో సేవ సంకల్ప పాదయాత్ర పోస్టర్ను ఆవిష్కరించామని ఈనెల, 6,7, తేదీలలో బీజేవైఎం రాయలసీమ కోఆర్డినేటర్, గుడిపాటి సుబ్బరాజు, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున మరియు బిజెపి నేతలు కడప చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం మండలంలో 6 న సాయంత్రం పాదయాత్రగా ఒంటిమిట్టకు వెళ్తారని కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాయలసీమ జోనల్ ఇంచార్జ్, గుడిపాటి సుబ్బ రాజుజిల్లా అధ్యక్షులు మల్లికార్జున, సిద్ధవటం మండల బిజెపి అధ్యక్షులు సుబ్రమణ్యం, మండల బీజేవైఎం ముసలి బాలకృష్ణ, బిజెపి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, తదితర బిజెపి నేతలు పాల్గొన్నారు



# సాఫ్ట్బాల్ బేస్బాల్ జిల్లా జట్టు కు మడితాడు విద్యార్థులు ఎంపిక

**సుందుపల్లి (ప్రజా సీమ)**

ఉమ్మడి కడప జిల్లా పరిధిలోని సాఫ్ట్బాల్ బేస్ బాల్ బాలురు జిల్లా జట్టు కు మడితాడు జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం బ్రహ్మంగారిమఠంలో జరిగిన అండర్ 19 ఎస్ జి ఎఫ్ సాఫ్ట్ బాల్, బేస్ బాల్ కడప జిల్లా జట్టు కు మడితాడు ఉర్దూ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. మడితాడు ఉర్దూ ఉన్నత పాఠశాలకు చెందిన షైక్ ఇరఫాన్ ,షేక్ నిజాం లు ఈ నెల 10 11 12 తేదీలలో వెస్ట్ గోదావరి పెదవేగి లో జరిగే పోటీలలో పాల్గొంటారనీ ప్రధానోపాధ్యాయులు షేక్ అబీదుల్లా తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ షేక్ ఆరిఫుల్లా, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శివాజీ నాయక్ తెలిపారు.



# పేదలకు ఇళ్ల మంజూరు హర్షణీయం

## - మంజూరై మధ్యలోనే నిలిచిపోయిన ఇళ్ల మాటేమిటి!

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**



పేదలకు కొత్తగా 3 లక్షల ఇళ్ల మంజూరు హర్షణీయం అని, అయితే గతంలో మంజూరై మధ్యలోనే వివిధ దశల్లో నిలిచిపోయిన లక్షలాది పేదల ఇళ్ల మాటేమిటి అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కడప జిల్లా పులివెందుల మెగా ఇళ్ల కాలనీలోనే 6950 ఇళ్లులు ఆరేళ్ల క్రితం పేదలకు మంజూరైన, ఇప్పటికీ కేవలం 15 ఇళ్లల్లో మాత్రమే లబ్ధిదారులు చేరారన్నారు. పులివెందులలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల పేదల ఇళ్ల నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయినట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేస్తున్న ఆర్థిక సహాయం ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. కొత్త ఇళ్ల నిర్మాణంతో పాటు అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లను కూడా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ ప్రత్యూష, శాంతినికేతన్ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్**

ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లాలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పుల్లంపేటకు చెందిన శ్రీ ప్రత్యూష హై స్కూల్ మరియు శ్రీ శాంతినికేతన్ హై స్కూల్ ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రత్యూష హై స్కూల్ ఉపాధ్యాయురాలు కోట సరళమ్మ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కాగా, శ్రీ శాంతినికేతన్ స్కూల్ ఉపాధ్యాయురాలు ఎన్. శ్రీదేవి కూడా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై సత్కారం అందుకున్నారు. తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ చేతుల మీదుగా వారికి బెస్ట్ టీచర్ అవార్డులు అందజేసి సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తిలో వారు అందిస్తున్న సేవలు, విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, సత్యవేడు ఎమ్మెల్యే మురళీమోహన్, టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, డీ.ఈ.ఓ కుమార్, అపుస్మ తిరుపతి జిల్లా అధ్యక్షులు, విశ్వం స్కూల్ అధినేత విశ్వనాథ్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ప్రత్యూష హై స్కూల్ కరస్పాండెంట్ కాసల భాను ప్రసాద్, శ్రీ శాంతినికేతన్ సంస్థ కరస్పాండెంట్ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు ఉపాధ్యాయులకు అవార్డులు రావడం పాఠశాలలకు, ఉపాధ్యాయ బృందానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. శ్రీ ప్రత్యూష హై స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, హెడ్మాస్టర్ సుబ్బ నరసింహులు, ఇన్చార్జిలు రాధ, రవి, ఉపాధ్యాయులు వాసు, కృష్ణ, రహిమాన్, మహబూబ్బీ, నాగలక్ష్మి, రజిని, సురేష్, ప్రసన్న, రెడ్డమ్మ, జ్యోతి, బాలాజీ బాబు తదితరులు కోట సరళమ్మను అభినందించారు. అలాగే శ్రీ శాంతినికేతన్ స్కూల్సిబ్బంది ,విద్యారు ్ధలు, తల్లిదండ్రులుఎన్. శ్రీదేవినిఅభినందించారు. వారి బోధనా నైపుణ్యం, విద్యార్థుల పట్ల చూపే ప్రేమ, క్రమశిక్షణ, కష్టపడే స్వభావం వారిని ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిపాయని ప్రశంసించారు. ఇద్దరు ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు రావడం పుల్లంపేట విద్యారంగానికి గొప్ప గౌరవం. వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, మరిన్ని విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దాలని కరస్పాండెంట్లు ఆకాంక్షించారు.







# కూటమి పాలనలోనే 'రాయలసీమ రైజింగ్'

## జల జీవన్ మిషన్‌తో రాజంపేట దాహార్తికి శాశ్వత పరిష్కారం.

## సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంపై ప్రశంసలు.

## ప్రొద్దుటూరు బహిరంగ సభలో పాల్గొన్న రాజంపేట ఇన్‌ఛార్జ్ చమర్తి.







**ప్రొద్దుటూరు(ప్రజా సీమ)**

కూటమి ప్రభుత్వ సమర్ధ పాలనలోనే 'రాయలసీమ రైజింగ్' సాకారమవుతోందని రాజంపేట నియోజకవర్గ ఇన్ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించిన ప్రతిష్టాత్మక 'జల జీవన్ మిషన్ 2.0 – అమరజీవి జలధార' భారీ బహిరంగ సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజనరీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ల నాయకత్వంలో రాయలసీమ సమగ్ర ప్రగతి దిశగా వడివడిగా అడుగులు వేస్తోందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే తాగునీరు, సాగునీరు వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళికలతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ జల జీవన్ మిషన్ ద్వారా రాజంపేట నియోజకవర్గానికి ఎనలేని ప్రయోజనం చేకూరనుందని జగన్ మోహన్ రాజు వివరించారు. పల్లెల్లోని ప్రతి గడపకూ కుళాయిల ద్వారా రోజుకు తలసరి 55 లీటర్ల శుద్ధ జలం అందుతుందని, ఏళ్ల తరబడి పీడిస్తున్న భూగర్భ జలాల కొరత, ఫ్లోరైడ్ బాధల నుంచి ప్రజలకు శాశ్వత విముక్తి లభిస్తుందని తెలిపారు. పాఠశాలలు, అంగన్‌వాడీలు, ఆసుపత్రులు, పంచాయతీలకు సైతం రక్షిత నీటి సౌకర్యం లభించడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి యజ్ఞానికి ప్రజలంతా సంపూర్ణ మద్దతు అందించాలని ఆయన కోరారు.

# ఒంటిమిట్ట అభివృద్ధికి ఆదేశాలు ఇవ్వండి

## ముఖ్యమంత్రి విన్నవించుకున్న ముద్దు కృష్ణారెడ్డి,,

**ప్రొద్దుటూరు,(ప్రజా సీమ) రాజంపేట టిడిపి ఇన్చార్జ్**

చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశానుసారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని హెలిపాడ్ వద్ద తెలుగుదేశం యువ నాయకుడు, ఒంటిమిట్ట మాజీ జడ్పిటిసి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డి కలిసి ఒంటిమిట్ట మండలంలోని పలు సమస్యల నాయన దృష్టికి తీనుకువెళ్లారు. ముఖ్యంగా కుడుములూరు తదితర గ్రామాల్లో ఇళ్ల స్థలాల సమస్య , ఆర్డిఓ అనుమతి వచ్చిన 12.26 సెంట్ల భూమిలో త్వరగా పట్టాలు పంపిణీ చేయాలని,ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలనీ,కుడములూరు రోడ్డు సమస్య మండలంలో రోడ్ల సమస్యలు,తాగునీటి సమస్యలు, ఒంటిమిట్ట సిద్ధవటం లో ఏడో విడతలో పేదలకు ఇచ్చిన భూ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ముద్దుకృష్ణ రెడ్డి తెలిపారు.



# డిప్యూటీ సీఎం పవన్ తో రవిశంకర్

## - సాదరాభిమానంగా ఆహ్వానం

**వేంపల్లె ప్రజాసీమ:**



జల్ జీవన్ మిషన్ 2.0 అమరజీవి జలధార పనులకు శంకుస్థాపన చేసేందుకు జిల్లాకు విచ్చేసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని జనసేన సీనియర్ నేత దాసరి రవిశంకర్ కలిశారు. సోమవారం ప్రొద్దుటూరుకు విచ్చేసిన ఆయన్ని సాదరాభిమానంగా ఆహ్వానం పలికారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. అలాగే ఎపిపి సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కళ్యాణ్ ల చేతుల మీదుగా ఆ ప్రాజెక్ట్ పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కీలకంగా ఈ ప్రాజెక్ట్ నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యం, సురక్షితమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రవిశంకర్ వెల్లడించారు. ఓ వైపు ప్రజా సంక్షేమ పాలన మరోవైపు రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర ప్రగతికి నిదర్శనమని తెలిపారు.

ప్రజాసీమ

# మెడికల్ కాలేజీని పూర్తిచేసి,బిటీ కాలేజీని యూనివర్సిటీ చేయాలి

## - సమ్మర్ స్టోరేజీని నింపి ప్రజల దాహార్తిని తీర్చాలి

## - కరువు నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం

## - రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విమర్శలు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

హంద్రీ-నీవా ద్వారా కృష్ణ జలాలు మదనపల్లికి వచ్చినప్పటికీ తాగునీటి కష్టాలు తీరలేదని,చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పూర్తిస్థాయిలో నింపి మదనపల్లె ప్రజల తాగునీటి కష్టాలను తీర్చాలని రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం బెంగళూరు రోడ్డులోని హాజీ ప్యారిజాన్ గార్డెన్ నందు మదనపల్లి వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 2న మదనపల్లిలో ఏపీ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పాల్గొని రూ.లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ ఏర్పాటు చేస్తున్నట్లు హడావిడి చేశారని,దీనితో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు.అయితే మదనపల్లి గుండా హంద్రీ-నీవా జలాలు వెళు_న్నప్పటికీ మదనపల్లి ప్రజలు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుక్కునే పరిస్థితి ఉందన్నారు.చిప్పిలి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ నింపకపోవడంతో ప్రజల అవస్థలు పడుతున్నారన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో మదనపల్లి మెడికల్ కళాశాల దాదాపు పూర్తయిందని వైద్యులు,సిబ్బందిని సైతం నియమించి వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందని, ప్రభుత్వం వచ్చిన వెంటనే మెడికల్ కళాశాలను పక్కన పెట్టిందని ఆరోపించారు.మెడికల్ కళాశాల పూర్తయితే పేదలకు నాణ్యమైన వైద్యం అందేదని ఆయన తెలిపారు.వాస్తవానికి లక్ష కోట్లు పెట్టుబడులను అమరావతిలో పెడుతున్నారని అడుగు రూ.2000 ఖర్చు చేయాల్సిన చోట,20 వేలు ఖర్చు పెడుతున్నారని,నీటిని తోడడానికి ఏడాదికి రూ.500 కోట్లు ఖర్చు పెడుతున్నారని విమర్శించారు.కేవలం 100 కోట్లు ఖర్చు పెడితే మదనపల్లె మెడికల్ కళాశాల పూర్తవుతుందన్నారు.చారిత్రాత్మక బీటీ కళాశాలను యూనివర్సిటీ హోదా కల్పించడంలో జాప్యం చేస్తున్నారన్నారు.అనీబిసెంట్ ట్రస్ట్ వారు రూ.200 కోట్ల విలువైన ఆస్తులు ప్రభుత్వానికి అప్పగించారని,అన్ని జీవోలు వచ్చిన తర్వాత యూనివర్సిటీ చేయకపోవడం బాధాకరమన్నారు.మెడికల్ కళాశాల,బిటీ కళాశాలను యూనివర్శిటి చేస్తే మదనపల్లెని సరస్వతి నిలయంగా మార్చవచ్చునని మాజీ సీఎం జగన్ భావించారన్నారు.వాటిని కూటమి ప్రభుత్వం నీరుగార్చిందన్నారు.ఇక అన్నమయ్య జిల్లాలో కరువు విలయతాండవం చేస్తోందని,కరువు నివారణ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.వ్యవసాయ బోర్లు పూర్తిస్థా యిలో అడగంటిపోయాయని ,రైతులు పాడిఆవులు పశువులను అమ్ముకునే పరిస్థితి నెలకొందన్నారు. కనీసం పశుగ్రాసం కూడా సరఫరా చేయడం లేదని విమర్శించారు.గత ప్రభుత్వం నేతన్న నేస్తం పథకం ద్వారా అర్హులైన చేనేత కార్మికులకు అందరికీ లబ్ధిచేకూర్చడం జరిగిందని,ప్రస్తుత ప్రభుత్వం నేతన్న సేవలో పథకం దుర్వినియోగం చేసిందన్నారు.మెడికల్ కళాశాలను పూర్తి చేయాలని,సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నింపాలని,బిటీ కళాశాలను యూనివర్సిటీ చేయాలని,జిల్లా కేంద్రమైన మదనపల్లిని అభివృద్ధి చేసి కూటమి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నేతలు నిస్సార్ అహ్మద్,డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,అనూషా రెడ్డి,షమీమ్ అస్లాం,ఉదయ్ కుమార్,ఎస్.ఏ కరీముల్లా,దేవతా సతీష్,సి.పి రాఘవ రెడ్డి,జన్నే శేషాచలపతి నాయుడు,నూర్ అజామ్,తట్టి శ్రీనివాసులు రెడ్డి పెద్దసంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి కూటమి ఆశయాలే రాష్ట్ర ప్రగతికి నిదర్శనం

## - మహమ్మద్ షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి (దిల్ మాంగే)

**వేంపల్లె ప్రజాసీమ:**

టిడిపి కూటమి ప్రభుత్వ ఆశయాలే రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రగతికి నిదర్శనమని టిడిపి నేతలు మహమ్మద్ షబ్బీర్, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి(దిల్ మాంగే)లు వెల్లడించారు. సోమవారం ప్రొద్దుటూరులో జల జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపి సిఎం చంద్రబాబు, డిసిఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా రూ.30 వేల కోట్ల వ్యయంతో ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించేందుకు చేపడుతున్న జల్ జీవన్ మిషన్ 2.0 అమరజీవి జలధార పనులకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి టిడిపి కూటమి ప్రభుత్వం పలు కీలక ఆశయాలు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ వస్తుందన్నారు. రాష్ట్ర శ్రేయస్సు, ఆర్థిక వృద్ధిని సాధించడమే లక్ష్యంగా టిడిపి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, అల్తాఫ్, సేక్, బాషా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అనంతంపల్లి విద్యార్థులు

## 36వ సబ్ జూనియర్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**పుల్లంపేట ప్రజా సీమ న్యూస్:**

అనంతపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు 10వ తరగతి విద్యార్థులు 36వ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు మరియు గ్రామానికి గర్వకారణం.ఈ నెల 4న అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్‌లో 36వ సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్స్‌లో అనంతపల్లి ఉన్నత పాఠశాలకు చెందినఎస్. దీక్షటి. లావణ్యఆర్. ప్రవీణ్ పదవ తరగతి విద్యార్థులు ఎంపికయ్యారు.ఎంపికైన ఈ విద్యార్థులు ఈ నెల 10 నుండి 12 వరకు పశ్చిమ గోదావరి జిల్లాలోని నూజివీడులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో అన్నమయ్య జిల్లా తరపున పాల్గొంటారని పాఠశాల హెడ్‌మాస్టర్ పనీంద్ర మరియు ఫిజికల్ డైరెక్టర్ మయూరి తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.




# పరిశోధన రంగంలో మార్పులపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

## - మిట్స్‌లో అట్టహాసంగా ఎం.టెక్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం





**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో 2026-27 విద్యాసంవత్సరానికి ఎం.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాన్ని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,డైరెక్టర్-అడ్మిషన్స్ డాక్టర్ దీపాంకర్ రాయ్,డీన్-స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్రప్రకాష్ గుప్తా మరియు విభాగాధిపతులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంలో చోటుచేసుకుంటున్న నూతన మార్పులు, ఆధునిక ఆవిష్కరణలు,పరిశోధనా రంగంలో జరుగుతున్న అభివృద్ధిపై విద్యార్థులు నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలన్నారు.ఎం.టెక్ విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశోధన,ఆవిష్కరణలు,పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు.విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలను అధ్యాపకులతో పంచుకొని వాటిని పరిశోధనా ప్రాజెక్టులు,నూతన ఆవిష్కరణలుగా మలుచుకోవాలన్నారు.వివిధ విభాగాల విద్యార్థులు,అధ్యాపకులతో కలిసి మల్టీడిసిప్లినరీ పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చని తెలిపారు.యూనివర్సిటీలో అందుబాటులో ఉన్న ఆధునిక ప్రయోగశాలలు ,పరిశోధనా సౌకర్యాలు ,మౌలిక వసతులు,గ్రంథాలయం తదితర వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు కేవలం ఉద్యోగం పొందడమే లక్ష్యంగా కాకుండా,నూతన ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకువచ్చే స్థాయికి ఎదగాలని ,ఉన్నత విద్య,పరిశోధన,పరిశ్రమలు,స్టార్టప్ రంగాల్లో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాధిపతులు డాక్టర్ ఎమ్.శ్రీదేవి,డాక్టర్ ఎస్.పద్మ,అధ్యాపకులు మరియు ఎం.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# అతికారి కృష్ణతో నవీన్ కుమార్ భేటీ..!

## - సహకారానికి వినతి

**రాజంపేట (ప్రజా సీమ):**



రాజంపేట పార్లమెంటరీ జనసేన సమన్వయకర్త అతికారి కృష్ణతో సోమవారం సీనియర్ తెలుగుదేశం నాయకులు డాక్టర్ నవీన్ కుమార్ భేటీ అయ్యారు. రాజంపేట మున్సిపల్ చైర్మన్ బరిలో ఉన్న తనకు సంపూర్ణ సహకార అందించాల్సిందిగా కృష్ణకు డాక్టర్ నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కూటమి నేతల మధ్య ఐక్యత, సహకారం ఎంతో అవసరమని ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ కుమార్ తెలిపారు. చైర్మన్ బరిలో ఉన్న తను మున్సిపల్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రజలను కలుసుకుంటూ, సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుంటుండడం తదితర అంశాలన్నింటినీ కృష్ణతో డాక్టర్ నవీన్ కుమార్ చర్చించడం జరిగింది. రానున్న పురపాలక సంస్థల ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయాలనుకుంటున్న తనకు సంపూర్ణ మద్దతు ఇవ్వాల్సిందిగా జనసేన నేతలకు డాక్టర్ నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాల ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల మంచి స్పందన లభిస్తున్నదని, ఈ స్పందనను చూస్తే రానున్న పురపాలక సంస్థల ఎన్నికల్లో కూటమికి చెందిన అభ్యర్థులు ఘనవిజయం సాధించబోతున్నట్లు అర్థమవుతున్నదన్నారు. ఈ సందర్భంగా జనసేన నేత అధికారి కృష్ణ కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది

# ప్రశాంత్ నగర్ నందు అక్టోబర్ 11 నుండి దసరా ఉత్సవాలు

## - శ్రీరామ్ చినబాబు,సీడ్స్ మల్లికార్జున నాయుడులకు ఆహ్వానం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని ప్రశాంతనగర్ నందు నిర్వహించ తలపెట్టిన శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టీడీపీ సీనియర్ నాయకులు సీడ్ మల్లికార్జున నాయుడులను ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ఆహ్వానించారు.ప్రశాంత్ నగర్ నందు అక్టోబర్ 11 నుంచి 21 వరకు నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాలకు పట్టణంలోని ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు.ప్రజలు శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది ప్రశాంత్ నగర్ నందు దసరా ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.యువత ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు.దసరా ఉత్సవాలకు తప్పక హాజరవుతానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ,వెంకట్ రెడ్డి,నరేష్ కుమార్,అఖిలేష్,యోగి,దివాకర్,మురళి తదితరులు పాల్గొన్నారు.



# జనార్ధన్‌రెడ్డి కాలనీలో వైసీపీకి పెరుగుతున్న ఆదరణ

**(ప్రజా సీమ) :**

నగరంలోని 54వ డివిజన్ జనార్ధన్‌రెడ్డి కాలనీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరుగుతోంది. నూకలపాటి సురేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు వైసీపీలో చేరాయి. ఈ సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి కోటేశ్వరరెడ్డి, డివిజన్ ఇన్‌చార్జ్ మస్తాన్ తదితరులు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కొత్తగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. 53, 54 డివిజన్లు వైసీపీకి కంచుకోటలుగా ఉన్నాయని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 53, 54 డివిజన్లలో వైసీపీ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు అతికారి కృష్ణ ఘన స్వాగతం

**సిద్ధవటం ప్రజా సీమ**

రాష్ట్రవ్యాప్తంగా రూ.30,156 కోట్ల విలువైన జల్ జీవన్ మిషన్ -- అమరజీవి జలధార ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు కడప జిల్లా ప్రొద్దుటూరుకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ ఘన స్వాగతం పలికారు. ప్రొద్దుటూరుకు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను అతికారి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికి, కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో చేపడుతున్న జల్ జీవన్ మిషన్ -- అమరజీవి జలధార ప్రాజెక్టులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. మరికాసేపట్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జల్ జీవన్ మిషన్ -- అమరజీవి జలధార ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు జనసేన శ్రేణులు పూర్తి సహకారం అందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి ఈ ప్రాజెక్టులు కీలకంగా నిలుస్తాయని అన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు

## - పోలీసు అధికారులకు జిల్లా ఏఎస్పీ వెంకటాద్రి ఆదేశం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయరాదని పోలీసు అధికారులను జిల్లా ఏఎస్పీ ఎం.వెంకటాద్రి ఆదేశించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.మొత్తం 67 పిర్యాదుల్లో భూ వివాదాలు 35,ఆర్థిక వివాదాలు 8,కుటుంబ వివాదాలు 9,న్యూసెన్స్ 5,పరిపాలనా సంబంధిత 2,సైబర్ 2 ఇతరలు 6 ఫిర్యాదులు ఉన్నాయన్నారు.బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను అదనపు ఎస్పీ ఆదేశించారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచాలన్నారు.ఈ కార్యక్రమానికి రాలేని వారు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు.



# వెలుగులో వైభవంగా ఉదయ్ కార్తికేయ రెడ్డి జన్మదిన వేడుకలు

## - దివ్యాంగులు,వృద్ధులకు అన్నవితరణ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వెలుగు సంస్థ వ్యవస్థాపకురాలు పద్మజ,వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి కుమారుడు ఎం.ఉదయ్ కార్తికేయ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం వెలుగు సంస్థ ప్రాంగణంలో దివ్యాంగులు,వృద్ధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఎం.ఉదయ్ కార్తికేయ రెడ్డి వెలుగు సంస్థకు విచ్చేసి దివ్యాంగులు,వృద్ధులను ప్రేమతో పలకరించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.వెలుగు సెక్రటరీ యం ఉదయ్ మోహన్ రెడ్డి,ఆర్.భాగ్యలక్ష్మి పెద్దమ్మ యం.సుజాతల ఆధ్వర్యంలో ఎం.ఉదయ్ కార్తికేయ రెడ్డి దివ్యాంగులు,వృద్ధుల మధ్య కేక్ కట్ చేయగా అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఉదయ కార్తికేయ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు,వృద్ధుల సమక్షంలో పుట్టినరోజు వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరూ పుట్టినరోజు వేడుకలను నిరాడంబరంగా జరుపుకొని సేవా కార్యక్రమాలల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం దివ్యాంగులు,వృద్ధులకు స్నాక్స్,పోషక విలువలతో కూడిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఉదయ్ కార్తికేయ రెడ్డి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,వార్డెన్ స్వీటీ,చిన్నారులు,వృద్ధులు పాల్గొన్నారు.





# దీర్ఘకాలిక సేవలు విశ్వ విద్యాలయ ప్రగతికి కీలక పాత్ర

## - ఆర్కేవ్యాలి డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్

**వేంపల్లె ప్రజాసీమ:**

2008 ఏడాదిలో నియమితులై దీర్ఘకాలిక సేవలందిస్తున్న బోధన సిబ్బందిని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ అభినందిస్తూ, వీరి సేవలు విశ్వవిద్యాలయ ప్రగతికి కీలక పాత్ర పోషించాయని కొనియాడారు. సోమవారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గత 18 ఏళ్ల నుంచి తమ విలువైన సేవలందిస్తున్న 32 మంది బోధన సిబ్బందిని ఘనంగా సత్కరించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ ఆర్జీయూకేటి -ఆర్కేవ్యాలి ని బిట్స్ పిలాని వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల స్థాయికి అభివృద్ధి చేసే సామర్థ్యం ఉందన్నారు. యూనివర్సిటీ అభివృద్ధికి మరింత ఉత్తమ సేవలను అందించాలని, విద్యార్థుల విద్యాప్రగతి, పరిశోధన, సంస్థాగత అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారిణి డా.రత్నకుమారి, అకాడమీక్ డీన్ జిలాని, స్టూడెంట్ వెల్ఫేర్ దీపిక, క్యాంపస్ మెయింటనెన్స్ బాల ఓబయ్య, ఇబిఎస్ కోఆర్డినేటర్ రోజర్ బిన్నీ తదితరులు పాల్గొన్నారు.




# భూ ఆక్రమణలపై బాధితుల ఫిర్యాదు

## సర్వే అనంతరం హక్కుదారులకు భూములు అప్పగిస్తాం

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట మండలం జాగువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జెడ్ హెచ్ డి సి భూములను ప్రభుత్వం సాగు చేసుకునేందుకు మంజూరు చేసిన భూమిని ఇతరులుఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ లేబాకు గంగమ్మ కుటుంబ సభ్యులు సోమవారం తహసీల్దార్‌ను ఆశ్రయించారు.సర్వే నంబర్ 779లోని 2 ఎకరాల 30 సెంట్ల భూమిని ప్రభుత్వం మంజూరు చేసిన నాటి నుంచి తాము సాగు చేసుకుంటున్నామని గంగమ్మ కుమారుడు రమణయ్య, మనవడు వెంకటేష్ తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు భూమిలో బోరు, డ్రిప్ పైపులు ఏర్పాటు చేసి సాగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భూమిపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ ఫిర్యాదుపై తహసీల్దార్ మురళీకృష్ణ స్పందిస్తూ, సదరు భూమికి సంబంధించి గతంలోనూ పలు అర్జీలు అందినట్లు తెలిపారు. ఇప్పటికే రెవెన్యూ సిబ్బంది పరిశీలన జరిపారని, సర్వేయర్ల ద్వారా సమగ్ర సర్వే నిర్వహించి రికార్డుల ఆధారంగా హక్కుదారులను గుర్తిస్తామని పేర్కొన్నారు.సర్వే పూర్తయ్యే వరకు ఎవరూ సంబంధిత భూముల్లోకి వెళ్లి సాగు చేయరాదని, వివాదాస్పదంగా ఉన్న భూములలో వెళ్లి గొడవలు చేయకూడదని ఆయన సూచించారు



# కూలీ డబ్బులు చెల్లించాలి

## ఎంపీడీవోకు దేవసముద్రం గ్రామస్తుల వినతి

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

విబిజి రాంజీ ఉపాధి హామీ పథకం కింద పనులకు హాజరైన తమకు కూలీ డబ్బులు చెల్లించలేదని, వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వత్తలూరు గ్రామపంచాయతీ పరిధిలోని దేవసముద్రం గ్రామస్తులు ఎంపీడీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు.గ్రామంలో ఉపాధి పనులకు హాజరైన పలువురి గ్రూపులకు కూలీ డబ్బులు చెల్లించారని, అయితే సునీత, గంగాదేవి గ్రూపులకు మాత్రం ఇప్పటివరకు డబ్బులు జమ కాలేదని గ్రామస్తులు తెలిపారు. తమ పేర్లపై మస్టర్ నమోదు చేశారా లేదా, తాము చేసిన పనికి కూలీ నమోదు అయిందా లేదా అనే విషయంపై సరైన సమాచారం ఇవ్వడం లేదని వాపోయారు.ఈ విషయంపై ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడిగినా తమకు స్పష్టమైన సమాధానం లభించడం లేదని, పని చేసినప్పటికీ తమకు మాత్రమే కూలీ డబ్బులు అందకపోవడం బాధాకరమని గ్రామస్తులు పేర్కొన్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి, తాము చేసిన పనికి సంబంధించిన కూలీ డబ్బులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు.



# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి పారిశుధ్య కార్మికుల సమస్యలు

## - సాదారంగా ఆహ్వానం పలుకుతూ పూలబొకే అందజేత

**వేంపల్లె ప్రజాసీమ:**

జల్ జీవన్ మిషన్ 2.0 అమరజీవి జలధార పనులకు శంకుస్థాపన, శ్రీకారం చుట్టేందుకు జిల్లాకు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త డా.హరిష్ సాదారంగా ఆహ్వానం పలుకుతూ పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా వేంపల్లె గ్రామ పంచాయతీకి సంబంధించి పారిశుధ్య కార్మికుల సమస్యలతో పాటు ఆయా సమస్యలపై డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన వీరి సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ కు ఆదేశాలిచ్చారు. అలాగే పులివెందుల నియోజకవర్గ ప్రజా సమస్యలపై తమ దృష్టికి తీసుకురావాలని, తక్షణమే పరిష్కార మార్గం చూపుతామని హామీ ఇచ్చారన్నారు.



# ఘనంగా పిఠాపురం మహారాజా జయంతి వేడుకలు

**పిఠాపురం (ప్రజా సీమ )**

ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిఠాపురం మహారాజా శ్రీ రాజారావు వెంకట కుమార మహీపతి సూర్యారావు బహదూర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డి.ఆర్.కె. రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల ఆవరణలోని మహారాజా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు విగ్రహాన్ని పుష్పాలతో అలంకరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.ఆర్.కె. రెడ్డి మాట్లాడుతూ విద్య, సామాజిక సేవా రంగాల్లో మహారాజా అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యంగా పేద, నిరుపేద విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వారి చదువుకు అవసరమైన సహాయ సహకారాలు, భోజన సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. విద్యాభివృద్ధి, పేద విద్యార్థుల సంక్షేమం, సమాజ అభ్యున్నతికి మహారాజా చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమన్నారు.మహారాజా ఆశయాలు, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, విద్యార్థులు విద్యతో పాటు సేవాభావం, మానవతా విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఆయన జయంతి సందర్భంగా విద్యా సేవలను స్మరించుకోవడం ద్వారా ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించడం అందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మహారాజాకు ఘనంగా నివాళులర్పించారు.



# ఎంపీకి మిథున్ రెడ్డికి స్వాగతం పలికిన తట్టి శ్రీనివాసులు రెడ్డి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో సోమవారం వైఎస్సార్సీపీ నాయకులతో నిర్వహించిన సమావేశానికి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ముందుగా తట్టివారిపల్లె సర్కిల్ వద్ద మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో అపూర్వస్వాగతం పలికారు.ఇందులో భాగంగా ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తట్టి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డి ఎంతో సమర్థవంతమైన నేత అని,ఆయన నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు.కార్యకర్తల సంక్షేమానికి పెద్దిరెడ్డి కుటుంబం ముందు వరుసలో ఉంటుందన్నారు.ఎంపీ మిథున్ రెడ్డి,సమన్వయకర్త నిస్సార్ అహమద్ సారథ్యంలో సమిష్టిగా పనిచేసి మదనపల్లి మున్సిపాలిటీని మరోసారి కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య,రెడ్డి సంఘం నాయకులు మాధవరెడ్డి,సాంబశివారెడ్డి,ఆవుల సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# పల్లె పండుగ--3.0తో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

**రూ.1.08 కోట్లతో బీటీ రహదారి పనులకు భూమిపూజ**

**గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

(ప్రజా సీమ) :

పల్లె పండుగ--3.0 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. కురిచేడు మండలంలో వినుకొండ ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి పడమర వీరయపాలెం గ్రామానికి వెళ్లే మార్గంలో రూ.1.08 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు ఆమె భూమిపూజ చేసి ప్రారంభించారు.రహదారి నిర్మాణం పూర్తయితే ఆయా గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. దర్శి నియోజకవర్గానికి పల్లె పండుగ--3.0 ద్వారా సుమారు రూ.25 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎస్సీ సోదరులు, మహిళల ఆహ్వానం మేరకు స్థానిక చర్చిలో పాస్టర్లు, క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బావి మరమ్మతు, స్మశాన వాటికకు స్థలం సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకురాగా, త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి--సుబ్బారావు, కురిచేడు మండల టీడీపీ అధ్యక్షుడు విడతల నెమిలయ్య, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, క్లస్టర్ ఘనపతి వెంకటేశ్వర్లు, గ్రామ టీడీపీ అధ్యక్షులు నరసింహారావు, గడ్డం బాలయ్య, కిలారి కొండయ్య, మస్తాన్‌వలి, బోల్లేపల్లి ఆదినారాయణ, ఏఎంసీ డైరెక్టర్ సువయ్య, దాసరి ఏడుకొండలు, నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, పడమర వీరయపాలెం గ్రామ టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**కలెక్టరేట్ వద్ద మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరసన**

(ప్రజా సీమ) :

మెడికల్ అండ్ హెల్త్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, భవిష్యత్ ప్రయోజనాలు కల్పించాలని ఏపీ ఎంహెచ్‌సీ జేఏసీ డిమాండ్ చేసింది. సోమవారం మార్కాపురం జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు నిరసన చేపట్టి తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు42018 నుంచి అమలవుతున్న వేతన తగ్గింపును సమీక్షించి 100 శాతం గ్రాస్ జీతాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14,600 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు వైద్య సేవలు అందిస్తున్నారని జేఏసీ నాయకులు తెలిపారు. అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అక్టోబర్ 6న నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు, 7న స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, పారామెడికల్ సిబ్బంది నిరసన కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. అయితే ఐసీయూ , క్యాజువాలిటీ, లేబర్ రూమ్ వంటి అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా విధులు కొనసాగిస్తామని జేఏసీ స్పష్టం చేసింది.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**తెలియని యాప్‌లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు: ఎస్పీ బి. ఉమామహేశ్వర్**

(ప్రజా సీమ) :

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. భూవివాదాలు, అత్తారింటి వేధింపులు, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలకు సంబంధించి ప్రజలు తమ వినతులను ఎస్పీకి అందజేశారు. చట్టపరిధిలో విచారించి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని లింకులు, అనుమానాస్పద ఏపీకె ఫైళ్లను క్లిక్ చేయవద్దని, ప్రభుత్వ అనుమతి లేని యాప్‌లలో అత్యాశకు లోనై పెట్టుబడులు పెట్టి మోసపోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరాలపై పోలీసులు పాఠశాలలు, కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాలు, సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్. సుధాకర్, బాపట్ల డీఎస్పీ సిహెచ్. చంద్రమౌళి, పీజీఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ‘మీకోసం’ ప్రజా ఫిర్యాదుల వేదికకు 100 ఫిర్యాదులు

(ప్రజా సీమ)

ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రకాశం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ‘మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్. యుగంధర్ బాబు ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి 100 ఫిర్యాదులు అందగా, ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర విచారణ అనంతరం నిర్ణీత గడువులో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ, సివిల్, ఆర్థిక వివాదాలు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, అత్తింటి వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు ప్రధానంగా అందాయి. వృద్ధులు, దివ్యాంగుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య, కొండేపి ఎస్సై త్యాగరాజు, ఎస్సై యాస్మిన్, ప్యానెల్ అడ్వొకేట్ బి. బాలాజీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్‌కు ఘన సత్కారం

(ప్రజా సీమ)

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, ఒంగోలు నగర 150 వసంతాల వేడుకల సందర్భంగా “విశిష్ట ప్రతిభా పురస్కారం” అందుకున్న శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్‌ను విద్యాసంస్థల సిబ్బంది ఘనంగా సత్కరించారు. శ్రీ హర్షిణి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్ గోరంట్ల హర్షిత్, ప్రిన్సిపల్ డా. ఎం. శ్రీనివాసరావుతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.
గత 30 ఏళ్లుగా విద్యారంగంలో అధ్యాపకుడిగా, విద్యావేత్తగా కొనసాగుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి రవికుమార్ చేస్తున్న సేవలను సిబ్బంది కొనియాడారు. నాణ్యమైన విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తూ ఒంగోలు నగర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా లభించిన విశిష్ట ప్రతిభా పురస్కారం మరింత ఉత్సాహాన్ని అందించాలని ఆకాంక్షించారు.



# ఈపురుపాలెంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

(ప్రజా సీమ) :

పల్లె పండుగ 3.0లో భాగంగా ఈపురుపాలెం సిండికేట్ వీవర్స్ కాలనీలో రూ.30 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రహదారుల నిర్మాణంతో ప్రజల రాకపోకలకు సౌకర్యం కలగడంతో పాటు గ్రామాల అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సత్కారం

(ప్రజా సీమ) :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్లో భాగంగా ఈపురుపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన అంగన్‌వాడీ ఉత్సవంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా కార్యక్రమాలు, మౌలిక వసతులను పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సమాజ ఆరోగ్యం కోసం సేవలందిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.15.13 లక్షలు

(ప్రజా సీమ) :

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో హుండీల లెక్కింపు కార్యక్రమం కార్యనిర్వహణ అధికారి గొలమారి శ్రీనివాసులు రెడ్డి, దేవాలయ ఇన్‌స్పెక్టర్ ఆర్.కె. చైతన్య పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ సందర్భంగా 5 నెలల 19 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించగా రూ.15,13,625 వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. గతంలో 4 నెలల 15 రోజులకు రూ.12,45,666 ఆదాయం రాగా, ఈసారి రూ.2,67,959 అదనంగా వచ్చినట్లు తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమంలో రాజ్యలక్ష్మి సేవా సంఘం మహిళలు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. భక్తుల సహకారంతో దేవస్థానం హుండీ ఆదాయం పెరిగిందని ఈవో గొలమారి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.



# మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్‌కు స్వచ్ఛ అవార్డు

**డిపో మేనేజర్ లావణ్యకు బ్రాహ్మణ సంఘం సభ్యుల సన్మానం**

(ప్రజా సీమ)

స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో స్వచ్ఛ బస్టాండ్‌గా గుర్తింపు పొంది అవార్డు అందుకున్న మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్యను బ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆదివారం మార్కాపురం ఆర్టీసీ డిపోలో గోపాలుని హరిహరరావు ఆధ్వర్యంలో సభ్యులు లావణ్యకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.కేవలం ఎనిమిది నెలల వ్యవధిలోనే బస్టాండ్‌ను పరిశుభ్రంగా తీర్చిదిద్ది ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించినందుకు వారు ప్రశంసించారు. భవిష్యత్తులో ప్రయాణికుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో కమలపురి శ్రీనివాస్, వాలిచర్ల కేశవరావు, ధూళిపాళ మధు, గోపాలుని రమేష్, శేషసాయి, నరసింహారావు, రామకృష్ణ, సుబ్రమణ్యం, ఆర్టీసీ యూనియన్ నాయకులు శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

## నా పేరు వాడి నా జీవితానికి అన్యాయం చేయొద్దు



ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ సోషల్ మీడియా వేదికగా చేసిన ఓ తాజా పోస్టు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. తన పేరును అనవసరమైన ప్రచారాలకు, చర్చలకు ఉపయోగించవద్దంటూ ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవితానికి ఇబ్బందులు కలిగించేలా తన పేరును ఉపయోగించొద్దని చేతులెత్తి వేడుకున్నారు. సోమవారం సోషల్ మీడియాలో స్పందించిన బండ్ల గణేశ్.. తనకు ఎలాంటి పదవులు, హోదాలపై ఆసక్తి లేదని స్పష్టం చేశారు. తన పేరు చుట్టూ జరుగుతున్న చర్చలు, ప్రచారాల వల్ల తాను ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన పోస్టు ద్వారా చెప్పుకొచ్చారు.దయచేసి మీ టైమ్‌పాస్ కోసం నా పేరు వాడి, నా జీవితానికి అన్యాయం చేయొద్దని చేతులెత్తి నమస్కరిస్తున్నాను అంటూ బండ్ల గణేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. తనకు ఎలాంటి పదవుల మీద కానీ, హోదాల మీద కానీ వ్యామోహం లేదని స్పష్టం చేశారు. అంతేకాకుండా మరే ఇతర విషయాలపైనా తనకు ఎలాంటి ఆశలు లేవని ఆయన తెలిపారు. లేనిపోని విషయాలు మాట్లాడి తన పేరును ఉపయోగించడంతో తనకు ఇబ్బందులు కలుగుతున్నాయని, అలాంటి ప్రచారాలకు దూరంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.అయితే బండ్ల గణేశ్ ఈ వ్యాఖ్యలు ఎవరిని ఉద్దేశించి చేశారనే దానిపై మాత్రం స్పష్టత లేదు. ఆయన తన పోస్టులో ఎవరిపేరును ప్రస్తావించలేదు. దీంతో ఆయన తాజా వ్యాఖ్యల వెనుక అసలు కారణం ఏమిటనే దానిపై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. తనకు పదవులు, హోదాలపై ఆసక్తి లేదని ప్రత్యేకంగా చెప్పడంతో.. ఆయన రాజకీయ లేదా ఇతర పదవులకు సంబంధించిన ప్రచారాలను ఉద్దేశించే ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారా? అనే చర్చ కూడా జరుగుతోంది. అయితే దీనిపై బండ్ల గణేశ్ ఎలాంటి వివరణ ఇవ్వలేదు. సాధారణంగా సోషల్ మీడియాలో తనదైన శైలిలో స్పందించే బండ్ల గణేశ్.. ఈసారి మాత్రం చాలా భావోద్వేగంగా తన అభ్యర్థనను వెల్లడించడం గమనార్హం. "నా జీవితానికి అన్యాయం చేయొద్దు" అంటూ ఆయన చేసిన విజ్ఞప్తి ప్రస్తుతం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

## మళ్లీ వాయిదా పడిన 'ఆదర్శ కుటుంబం'.. అసలు కారణం ఇదే, కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడంటే?




విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' మరోసారి వాయిదా పడింది. కొంతకాలంగా ఈ సినిమా విడుదలపై సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండగా.. తాజాగా నిర్మాత నాగవంశీ అధికారికంగా స్పందించి వాయిదా విషయాన్ని వెల్లడించారు. దీంతో ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే ఆసక్తి నెలకొంది. 'ఆదర్శ కుటుంబం' విడుదల వాయిదా వేయడానికి ప్రధాన కారణం పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడమేనని నిర్మాత నాగవంశీ తెలిపారు. కొన్ని సాంకేతిక పనులు మరో నాలుగైదు రోజులు ఆలస్యమవుతున్న నేపథ్యంలో అనుకున్న సమయానికి సినిమాను విడుదల చేయడం కంటే.. పూర్తి నాణ్యతతో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడమే మంచిదని చిత్రబృందం నిర్ణయించినట్లు చెప్పారు.సినిమా అవుట్‌పుట్‌పై టీమ్ పూర్తిగా సంతృప్తి చెందిన తర్వాతే దాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని నాగవంశీ వెల్లడించారు. సినిమా కాపీ చూసిన తర్వాత టీమ్ అంతా సంతృప్తిగా ఉందని భావించినప్పుడే విడుదల చేస్తామని, అందుకోసం కొంత సమయం తీసుకోవడం తప్పేమీ కాదని పేర్కొన్నారు. వెంకటేశ్--త్రివిక్రమ్ కాంబినేషన్‌పై భారీ అంచనాలు ఉండటంతో 'ఆదర్శ కుటుంబం' విడుదల తేదీపై మొదటి నుంచీ ఆసక్తి నెలకొంది. తొలుత ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్రకటించారు. అయితే ఆ తేదీ నుంచి అక్టోబర్ 9కి వాయిదా వేశారు. ఇప్పుడు మరోసారి విడుదల వాయిదా పడింది.కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్మాత నాగవంశీ తెలిపారు. దీంతో ఈ సినిమా అక్టోబర్‌లోనే వస్తుందా? లేక మరింత ముందుకు వెళ్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.వెంకటేశ్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న తొలి చిత్రమిది కావడంతో 'ఆదర్శ కుటుంబం'పై అభిమానుల్లో మొదటి నుంచీ భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన రావడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమాలో వెంకటేశ్ చిట్టిబాబు అనే మధ్యతరగతి వ్యక్తి పాత్రలో కనిపించనున్నారు. ఆయన భార్యగా శ్రీనిధి శెట్టి నటిస్తున్నారు. నివేదా పేతురాజ్, నారా రోహిత్, రావు రమేశ్, రఘుబాబు, సత్య తదితరులు కీలక పాత్రల్లో నటించారు. నారా రోహిత్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

## బాలయ్యకు విలన్‌గా రాజశేఖర్? ... కొరటాల శివ సినిమాలో కీలక పాత్రపై ఆసక్తికర టాక్



నటసింహం నందమూరి బాలకృష్ణ, స్టార్ డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య మాస్ ఇమేజ్‌కు, కొరటాల శివ మార్క్ కథా కథనాలు, సామాజిక అంశాలు తోడైతే సినిమా ఏ స్థాయిలో ఉంటుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం టాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇందులో బాలకృష్ణను ఢీకొట్టే ప్రధాన ప్రతినాయకుడి పాత్ర కోసం సీనియర్ హీరో డాక్టర్ రాజశేఖర్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు ఫిలింనగర్‌లో టాక్ వినిపిస్తోంది.యాక్షన్ సినిమాలతో పాటు విభిన్నమైన పాత్రల్లో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న రాజశేఖర్.. ఈ సినిమాలో ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం ఆసక్తిని పెంచుతోంది. కొరటాల శివ రూపొందిస్తున్న కథలో ఈ విలన్ పాత్రకు మంచి ప్రాధాన్యత ఉందని, బలమైన వ్యక్తిత్వంతో పాటు ఇంటెన్స్ సన్నివేశాలు, పదునైన డైలాగులు ఉంటాయని టాక్. బాలకృష్ణ లాంటి మాస్ హీరోకు ఎదురుగా అదే స్థాయిలో స్క్రీన్ ప్రెజెన్స్ ఉన్న నటుడు ఉంటే సినిమాకు మరింత బలం చేకూరుతుందని దర్శకుడు భావించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే రాజశేఖర్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది.ఈ ప్రచారం ప్రకారం.. కొరటాల శివ స్వయంగా రాజశేఖర్‌ను కలిసి కథతో పాటు ఆయన పాత్ర తీరుతెన్నులను వివరించినట్లు సమాచారం. ముఖ్యంగా విలన్ పాత్రలోని వైవిధ్యం, కథలో దానికి ఉన్న ప్రాధాన్యత రాజశేఖర్‌కు నచ్చినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.ఒకవేళ రాజశేఖర్ ఈ ప్రాజెక్టులో భాగమైతే మాత్రం బాలకృష్ణ, రాజశేఖర్ మధ్య వచ్చే సన్నివేశాలపై భారీ అంచనాలు ఏర్పడే అవకాశం ఉంది. ఇద్దరు సీనియర్ నటులు ఒకే తెరపై ప్రత్యర్థులుగా కనిపించడం అభిమానులకు కొత్త అనుభూతిని అందించే అంశంగా మారొచ్చు. మరోవైపు ఈ సినిమాలో బాలకృష్ణ తండ్రీకొడుకులుగా రెండు విభిన్నమైన పాత్రల్లో కనిపించనున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. కొరటాల శివ శైలికి తగ్గట్టుగా సామాజిక అంశాన్ని కుటుంబ భావోద్వేగాలతో ముడిపెట్టి కథను రూపొందిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనికి భారీ యాక్షన్ ఎపిసోడ్స్ కూడా జోడించనున్నారని సమాచారం.

## సూరి సినిమాకు సుహాస్ విలనిజం.. రూ.150 కోట్ల బ్లాక్‌బస్టర్ 'మండాడి' ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్




తమిళ నటుడు సూరి, టాలీవుడ్ యంగ్ హీరో సుహాస్ కాంబినేషన్‌లో తెరకెక్కిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'మండాడి' థియేటర్లలో సంచలన విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. మతిమారన్ పుగళేంది దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి ఏకంగా రూ.150 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టినట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఇప్పుడు ఈ బ్లాక్‌బస్టర్ సినిమా ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. 'మండాడి' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 8, 2026 నుంచి 'మండాడి' స్ట్రీమింగ్ కానుంది. తొలుత అక్టోబర్ 9న ఓటీటీలోకి వస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ఆ తేదీ కంటే ఒక రోజు ముందుగానే ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నెట్‌ఫ్లిక్స్ నిర్ణయించింది.తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లోనూ ఈ సినిమా అందుబాటులోకి రానుంది. దీంతో థియేటర్లలో సినిమా మిస్ అయిన ప్రేక్షకులతో పాటు, సుహాస్ విలనిజాన్ని ఓటీటీలో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు ఆడియన్స్‌కు కూడా ఇది గుడ్‌న్యూస్ అని చెప్పొచ్చు. కార్తీ హీరోగా నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'సర్దార్ 2' తో పోటీగా థియేటర్లలోకి వచ్చిన 'మండాడి' అనూహ్యంగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటింది. గ్రామీణ నేపథ్యంలో సాగే కథ, సంప్రదాయ పడవల పోటీ, స్పోర్ట్స్ అంశాలు, మైండ్ గేమ్స్, యాక్షన్ సన్నివేశాలను దర్శకుడు మతిమారన్ పుగళేంది ఆసక్తికరంగా తెరకెక్కించినట్లు ప్రేక్షకుల నుంచి స్పందన వచ్చింది.ముఖ్యంగా సూరి పోషించిన పాత్రకు, కథలోని సంఘర్షణకు మంచి ఆదరణ లభించింది. పెద్ద సినిమాల మధ్య విడుదలైనప్పటికీ 'మండాడి' ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడమే కాకుండా భారీ వసూళ్లు సాధించడం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది. ఈ సినిమాతో టాలీవుడ్ నటుడు సుహాస్ తమిళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టాడు. ఇప్పటివరకు తెలుగులో హీరోగా, వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్.. 'మండాడి'లో మాత్రం పూర్తిగా నెగెటివ్ షేడ్స్ ఉన్న కీలక పాత్రలో కనిపించాడు. సూరి, సుహాస్ మధ్య సాగే ఈగో వార్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా సుహాస్ తన పాత్రలో చూపించిన విలనిజం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. తెలుగులో హీరోగా మెప్పిస్తున్న నటుడు తమిళంలో ఇంత నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించడం కూడా సినిమాపై ఆసక్తిని పెంచింది. థియేటర్లలో రూ.150 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన 'మండాడి' ఇప్పుడు ఓటీటీలోకి రాబోతుండటంతో సినిమాపై మరోసారి ఆసక్తి నెలకొంది. అక్టోబర్ 8 నుంచి తెలుగు సహా ఐదు భాషల్లో స్ట్రీమింగ్ కానున్న ఈ సినిమా ఓటీటీలో ఎలాంటి స్పందన అందుకుంటుందో చూడాలి.




## చిరంజీవి--బాలకృష్ణ మల్టీస్టారర్.. బోయపాటి శ్రీను కీలక వ్యాఖ్యలు



మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ కలిసి ఓ సినిమా చేస్తే ఎలా ఉంటుంది? ఈ కాంబినేషన్ గురించి ఎప్పటి నుంచో అభిమానుల్లో ఆసక్తి ఉంది. అయితే గతంలో బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రయాణం వేడుకల సందర్భంగా చిరంజీవి స్వయంగా దర్శకుడు బోయపాటి శ్రీనుకు ఓ సవాల్ విసరడంతో ఈ కలయికపై ఒక్కసారిగా చర్చ మొదలైంది. చిరంజీవి, బాలకృష్ణతో కలిసి ఓ సినిమా చేయాలని బోయపాటిని కోరడంతో.. ఈ మల్టీస్టారర్ ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బోయపాటి శ్రీను.. ఈ ప్రతిష్టాత్మక కాంబినేషన్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చిరంజీవి, బాలకృష్ణలను కలిపి సినిమా చేయాలనే ఆలోచన కచ్చితంగా కార్యరూపం దాల్చాల్సిన విషయమేనని ఆయన అభిప్రాయపడ్డారు.

## దర్శకుడిగా కిరణ్ అబ్బవరం తొలి సినిమా.. 'ఇంట్రెస్టింగ్ టైటిల్ ఫిక్స్




యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం మరో ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కిరణ్.. ఇప్పుడు దర్శకుడిగా కూడా కొత్త బాధ్యతలు చేపట్టాడు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న తొలి సినిమాకు తాజాగా 'రియాలిటీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేసిన చిత్రబృందం.. సినిమాను క్రిస్మస్ కానుకగా 2026 డిసెంబర్ 25న థియేటర్లలోకి తీసుకురానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. కిరణ్ అబ్బవరం ఇప్పటివరకు హీరోగా పలు సినిమాలు చేస్తూ వచ్చాడు. అయితే 'రియాలిటీ'తో తొలిసారి మెగాఫోన్ పట్టుకుని దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టాడు. హీరోగా నటిస్తూనే సినిమాను డైరెక్ట్ చేయడం ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక ఆకర్షణగా మారింది.




## ఆదాయపు పన్ను సోదాలపై రకుల్ ప్రీత్ సింగ్ క్లారిటీ.. వాటితో నాకు ఎలాంటి సంబంధం లేదు



హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ పేరు ఇటీవల వార్తలలో తెగ నిలుస్తుంది. ఆదాయపు పన్ను శాఖ సోదాలకు సంబంధించి కూడా రకుల్ హాట్ టాపిక్‌గా మారింది. అయితే తనపై వస్తున్న వార్తలపై రకుల్ స్పందిస్తూ.. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘ వివరణ ఇచ్చింది. ఆ సోదాలకు నాకు ఎలాంటి సంబంధం లేదు అని రకుల్ ప్రీత్ సింగ్ స్పష్టం చేసింది. వాస్తవాలను నిర్ధారించుకోకుండా తన పేరును ఈ వ్యవహారంతో ముడిపెట్టి వార్తలు ప్రచురించారని ఆమె పేర్కొంది. ఇలాంటి తప్పుడు ప్రచారం తన ప్రతిష్ఠను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేసింది. తాను సాయుధ దళాల కుటుంబ నేపథ్యం నుంచి వచ్చానని, ఎంతో కష్టపడి తన కెరీర్‌ను నిర్మించుకున్నానని రకుల్ తెలిపింది.తనకు 20 ఏళ్ల వయసు నుంచే పన్నులు చెల్లిస్తున్నానని పేర్కొంది. చట్టబద్ధంగా తన ఆర్థిక వ్యవహారాలను నిర్వహిస్తున్నానని ఆమె చెప్పింది. అంతేకాకుండా అక్రమ విదేశీ నగదు బదిలీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని రకుల్ స్పష్టం చేసింది. వ్యక్తిగతంగా కానీ, ఏదైనా నిర్మాణ సంస్థ తరఫున కానీ ఇలాంటి అక్రమ లావాదేవీల్లో తాను పాల్గొనలేదని వెల్లడించింది. భారత్‌లో కానీ, విదేశాల్లో కానీ మరెవరిపేరుతోనైనా బినామీ ఆస్తులు కలిగి ఉన్నానన్న ప్రచారాన్ని కూడా ఆమె ఖండించింది. తనపై వచ్చిన వార్తలను "తప్పుడు, దురుద్దేశపూరితమైన, ఊహాజనిత కథనాలు"గా రకుల్ అభివర్ణించింది. ఇలాంటి వార్తలను ప్రచురించిన వారు వాటిని ఉపసంహరించుకుని వాస్తవాలను స్పష్టం చేయాలని ఆమె కోరింది.మీడియా సంస్థల వాణిజ్య ప్రయోజనాల కోసం వాస్తవాలను పక్కన పెట్టకూడదని రకుల్ పేర్కొంది. వార్తల కోసం, వాణిజ్య ఒత్తిళ్లు, ఒక వ్యక్తి ప్రతిష్ఠ, వాస్తవాలు, జీవనోపాధిపై ప్రభావం చూపే స్థాయికి వెళ్లకూడదని ఆమె సూచించింది. తనపై వస్తున్న ప్రచారానికి సంబంధించి రాకుల్ ప్రీత్ సింగ్ ఇలా తన వాదనను బహిరంగంగా వెల్లడించడంతో.. ఈ వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదన్న విషయాన్ని ఆమె స్పష్టం చేసినట్లయింది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma